**Singers:** P B Sreenivas, Jikki **Music Director:** S Rajeswara Rao

బంగరు బొమ్మా.. బంగరు బొమ్మా బలేజోరుగా పదవే పోదాము పై దేశం చూదాము

బంగారు బొమ్మా బలేజోరుగా పదవే పోదాము పై దేశం చూదాము బంగరు బొమ్మా...

పైసా పైసా పైసా పైసా పైసా ముందు జూపిస్తేను పై సంగతి చూదాము అప్పుడు లంగరెత్తివేదాం

పైసా ముందు జూపిస్తేను పై సంగతి చూదాము అప్పుడు లంగరెత్తివేదాం

అప్పన మామా ఓ అప్పన మామా

కలకత్తా పోయి కారులెక్కుదాం బొంబాయి పోయి బోటు లెక్కుదాం ॥2॥

ఢిల్లీ వెళ్ళీ విమానమెక్కి ఢిల్లీ వెళ్ళీ విమానమెక్కి మళ్ళీ తిరిగి మానూరొద్దాం బంగరు బొమ్మా

దారిఖర్చుకి దప్పి ఖర్చుకీ డబ్బు దస్కం తయారు చేస్తే దూరదేశమైనా తెల్లదొరల దేశమైనా

దూరదేశమైనా తెల్లదొరల దేశమైనా వస్తా పైసా పైసా

పైసాకేమీ పరవాలేదు డబ్బుంటే మనకిబ్బందిలేదు ఓహో

ఉన్నపాటున కురిపిస్తాను గలగలగలగలా ఏమిటి?

కాసులు రూకలు ఉన్నపాటున కురిపిస్తాను తాతగారి సొమ్ము మన తాతగారి సొమ్ము

తాతగారి సొమ్ముందని నాతో కోతలు కోస్తావేం మామా కోతలు కోస్తావేం

చేతికిచ్చిమాటాడవోయి చేతికిచ్చి మాటాడవోయి నీతో వస్తా నిను మురిపిస్తా

అప్పన మామా బంగరు బొమ్మా అప్పన మామా బొమ్మా మామా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy